# ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన–1 27, ఏప్రిల్, 2015

ఇంటర్మీడియట్ ఫలితాల్లో తెలంగాణ స్టేట్ రెసిడెన్షియల్ స్కూల్స్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబర్చడం పట్ల ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు సంతోషం వ్యక్తం చేశారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో రాష్ట్ర విద్యార్థులు 61.4 శాతం ఫలితాలు (ఉత్తీర్ణత) సాధించగా, సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ విద్యార్థులు 80.57 శాతం ఉత్తీర్ణత సాధించారు. ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ విద్యార్థులు 84.3 శాతం ఉత్తీర్ణత పొందారు. సోమవారమే ప్రకటించిన ఐఐటి/ జెఇఇ ప్రవేశ పరీక్షల్లో స్టేట్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో ఉత్తీర్ణులు కావడం పట్ల సిఎం హర్షం వ్యక్తం చేశారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల్లో కూడా ఇవే రకమైన ఫలితాలు వచ్చాయని గుర్తు చేశారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో నడిచే విద్యాసంస్థలు మెరుగైన ఫలితాలు సాధించగలరని విద్యార్థులు, ఉపాధ్యాయులు, నిర్వాహణ అధికారులకు ముఖ్యమంత్రి అభినందనలు తెలిపారు. కెజి టు పిజి విద్యా విధానం అమలు చేయాలనే ప్రభుత్వ యత్నాలకు ఈ ఫలితాలు ఎంతో స్ఫూర్తినిస్తున్నాయన్నారు.

-----------------------------------------------------

సిపిఆర్ఓ టు సిఎం